## నామినేషన్ ప్రక్రియపై అవగాహన ఉండాలి : కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నామినేషన్ దాఖలు ప్రక్రియపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నామినేషన్ ప్రక్రియపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి.సత్యప్రసాద్, జి.గణేష్, అశోక్ చక్రవర్తి, రాజేశ్వరి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీవో ఏ.శ్రీనివాస్, డీసీవో విజయకుమారి, కలెక్టరేట్ ఏవో అరుణ, సహాయ రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అమెరికాలో ఖమ్మం యువకుడిపై హత్యాయత్నం

మామిళ్లగూడెం, నవంబర్ 1: ఉన్నత విద్య నిమిత్తం అమెరికా వెళ్లిన ఓ యువకుడిపై అక్కడ గుర్తుతెలియని దుండగుడు కత్తితో దాడిచేశాడు. తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వరుణ్ ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నాడు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంలోని బుర్హాన్‌పురంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ పుచ్చా రామ్మూర్తి కుమారుడు వరుణ్ ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్లాడు. ఈ నెల 29న జిమ్ నుంచి బయటకు వస్తుండగా వరుణ్‌పై ఓ దుండగుడు అకస్మాత్తుగా కత్తితో దాడి చేశాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఇంకా స్పృహలోకి రాలేదని తల్లిదండ్రులు తెలిపారు. యువకుడి తల్లిందద్రులు అమెరికా వెళ్లేందుకు సహకరించాలని మంత్రి అజయ్‌కుమార్‌ను స్వయంగా కలిసి కోరారు. స్పందించిన మంత్రి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించినట్లు తెలిపారు. ఐటీశాఖ మంత్రి కేటీఆర్ బాధిత కుటుంబం అమెరికా వెళ్లేందుకు సహాయం అందిస్తామని మంత్రి కేటీఆర్ కార్యాలయం నుంచి బాధితుని తండ్రి రామ్మూర్తికి ఫోన్ వచ్చింది.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతంపై హర్షం

ఖమ్మం, నవంబర్ 1:(నమస్తే తెలంగాణ, ప్రతినిధి): ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వద సభ విజయవంతంపై బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య హర్షం వ్యక్తం చేశారు. సభను విజయవంత చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సభ సక్సెస్‌తోనే పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు ఖాయమైందన్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సండ్ర విజయం సాధించారన్నారు.

# ఊసరవెల్లిని మించిన వ్యక్తి తుమ్మల

**కరోనా, వరదలప్పుడు ఎక్కడ దాక్కున్నాడు ?**

**ఆయన వెంట ఉన్నది రౌడీ షీటర్లు, గంజాయి స్మగ్లర్లు**

**సీఎం సభను విజయవంతం చేయాలి**

**మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి అజయ్‌కుమార్**



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఖమ్మం, నవంబర్ 1: తుమ్మల నాగేశ్వరరావు కంటే రంగులు మార్చే ఊసరవెల్లి నయమని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మమత ఆడిటోరియంలో జరిగిన బీఆర్ఎస్ యువజన కమిటీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు 40 ఏండ్లలో నీచమైన రాజకీయాలు చేశారని, ఆయన ఏ ఒక్కరికీ న్యాయం చేయలేదని అన్నారు. ఎక్కడా ఆప్షన్ లేకపోయేసరికి ఖమ్మం వచ్చాడని, ఖమ్మం ప్రజలపై ప్రేమ ఉండి కాదని అన్నారు. 2014లో తనపై ఓడిపోయిన తరువాత ఈ పది సంవత్సరాలు తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడికి పోయాడని, ఖమ్మం ప్రజల గురించి ఏమైనా పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో, వరదల సమయంలో తుమ్మల ఎక్కడ దాక్కున్నాడని అన్నారు. 50 సంవత్సరాలుగా పువ్వాడ కుటుంబం ఖమ్మం ప్రజలతోనే ఉన్నదని, నా తండ్రి నాగేశ్వరరావు రెండు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా పనిచేశారని, గెలిచినా, ఓడినా ఖమ్మం వదిలి పెట్టలేదన్నారు. తుమ్మల ఓల్డ్ వెస్పా స్కూటర్ లాంటి వారని, తాను స్పోర్ట్స్ బైక్ లాంటి వాడినని అన్నారు. తుమ్మల 40 ఏండ్లలో ఖమ్మంకు ఏమి చేశారో చెప్పాలని, తాను మంత్రిగా ఉన్న నాలుగేండ్లలోనే ఖమ్మం ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. తన వెంట ఉన్నది నికార్సయిన యువకులు అని, తుమ్మల వెంట ఉన్నది రౌటీషీటర్లు, గంజాయి స్మగ్లర్లు అని అన్నారు. నేను పక్కా లోకల్ అని, తుమ్మల ఇక్కడ లోకల్ కాదని, గండుగలపల్లినో, హైదరాబాద్‌నో వెల్తాడే తప్ప ఖమ్మంలో ఉండడని అన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను, తనను హ్యాట్రిక్‌గా గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పువ్వాడ తనయుడు డాక్టర్ నయన్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా కిరణ్, పారా ఉదయ్, మాటేటి కిరణ్, బలుసుమురళి కృష్ణ, సాయి, గోపి సందేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన 30 కుటుంబాలు

ఖమ్మం, నవంబర్ 1: ఖమ్మం నగరంలోని 28వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రకాష్‌నగర్‌లో 30 కుటుంబాల వారు బీఆర్ఎస్ అభ్యర్థి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బుధవారం మంత్రి పువ్వాడ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి నిరోధకులను ఎన్నికల్లో ఓడిస్తామని, బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే నేడు ప్రజలు, కార్మికులు సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో విద్యాసాగర్, పాషా, నరసింహాలు, మురళి, రమణ మేస్త్రి, అంజిబాబు, సుమన్, చిరంజీవి, నరసింహారావు, ఉపేందర్, ఉమా మహేశ్, వెంకటేశ్వర్లు, వీరేష్, బిబ్లా, వెంకన్నకు స్వాగతం పలికారు. డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ లక్ష్మి, నాగరాజు, నరసింహారావు, రఘు, లింగయ్య, శ్రీశైలం, వెంకన్నగౌడ్, కొండయ్య, యర్రా అప్పారావు, పాపారావు, వీరభద్రం ఉన్నారు.

## రాజకీయ లబ్ధికోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు

**విలేకరుల సమావేశంలో ఐఎంఏ ప్రతినిధులు**

ఖమ్మం సిటీ, నవంబర్ 1: గడిచిన పదేళ్ల కాలంలో ఖమ్మంలోని ప్రైవేట్ వైద్యులకు ఎలాంటి ఇబ్బందులు లేవు.. ఏ ఒక్కరూ బెదిరింపులకు పాల్పడలేదు.. ఆసుపత్రులపై ఉద్దేశపూర్వక దాడులు అస్సలు జరుగలేదు.. కానీ ఎన్నికల కోసం కొందరు వాట్సప్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా వేదికగా మాపై తప్పుడు ప్రచారానికి తెరలేపడం సరైన పద్ధతి కాదని ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ నారాయణ రావు, డాక్టర్ జగదీష్, డాక్టర్ కిషన్, డాక్టర్ తన్మయ్, డాక్టర్ జగదీష్ అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. ఇటీవల కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రైవేట్ వైద్యరంగాన్ని అడ్డం పెట్టుకుని మమత హాస్పిటల్, మంత్రి అజయ్‌పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టారు. ఐఎంఏ, ప్రైవేట్ వైద్యులకు రాజకీయాలతో సంబంధం లేదని, తమను వాటిల్లోకి లాగవద్దని హెచ్చరించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మాపై కొందరు కావాలని పుకార్లు పుట్టిస్తున్నారని, తమను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన వైద్య వృత్తిని మనమే అవహేళన చేసుకోవద్దని పరోక్షంగా హెచ్చరించారు.

# సభల జోరు.. జన హోరు

- సత్తుపల్లి, ఇల్లెందు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్
- సభలకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- గులాబీమయంగా రెండు పట్టణాలు
- పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిన కేసీఆర్ పర్యటన



ఖమ్మం, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది.. జనప్రవాహం కదిలింది.. ఖమ్మం జిల్లాలోని కల్లూరు, భద్రాద్రి జిల్లాలోని ఇల్లెందులో జరిగిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలు జన సునామీలను తలపించాయి. సభలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా జనం తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా జన నేతను చూసేందుకు వేచి ఉన్నారు. సభా ప్రాంగణంలో సెల్ఫీలు తీసుకుంటూ యువతీ యువకులు సందడి చేశారు. 'జై కేసీఆర్.. జై జై కేసీఆర్' నినాదాలతో సభా ప్రాంగణాలు దద్దరిల్లాయి. సీఎం కేసీఆర్ రాక బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. కేసీఆర్ అధినేత ప్రసంగానికి ప్రజలు హర్షధ్వానాలతో జైకొట్టారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వివరిస్తుండగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల వ్యవహార శైలిపై పరోక్షంగా ముఖ్యమంత్రి సంధించిన వాగ్బాణాలకు ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రతి ఎస్సీ కుటుంబానికి దళితబంధు ఇస్తానని, పథకం ఇచ్చేరోజు తానే స్వయంగా సత్తుపల్లికి వస్తానని ప్రకటించినప్పుడు సభికులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. ఇల్లెందులో ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న, సత్తుపల్లిలో ప్రజాగాయని మధుప్రియ బృందం ధూం ధాం సభికులను ఉర్రూతలూగించింది. సత్తుపల్లిలో గులాబీ జెండాపై మధుప్రియ పాడిన పాటకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య నృత్యం చేసి సభికులను ఉత్సాహపరిచారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



ప్రచారం నిర్వహిస్తున్న ఆర్‌జేసీ కృష్ణ,అప్పారావు



2వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న పాల్వంచ కృష్ణ

ఖమ్మం, నవంబర్ 1: ఖమ్మం నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ కోరారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, 29వ డివిజన్‌లో ఎర్రా అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆర్‌జేసీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గడప గడపకూ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి మూలకారణం ఎమ్మెల్యే అజయ్‌నే అని వివరించారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే అజయ్‌ని గెలిపించాలని కోరారు. పార్టీ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ, మహిళా సెక్రెటరీ సట్టు గోపిక, నాయకులు సోమన బోయిన సత్యం, నేరెళ్ళ ఉపేందర్, శ్రీదేవీ, ప్రసన్న, తాళ్లూరి శైలజ, వెలిశాల అశ్వినీ గంధం భవాని, పత్తిపాక రమేష్, తురక వెంకన్న, ఆలస్యం చిన్న రవి, వల్లూరి వెంకటేశ్వర్లు, అంకిత తిరుమలరావు, పసుపులేటి రామకృష్ణ, కారంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్లలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

రఘునాథపాలెం, నవంబర్ 1: ప్రజల సంక్షేమ కోసం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని పార్టీ నాయకులు ప్రజలను కోరారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం నగర పరిధిలోని పలు డివిజన్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందనే భరోసా కల్పించారు. 2వ డివిజన్ పరిధి 59వ బూత్‌లో కన్వీనర్ చిలుకోటి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో కొట్టే నాగేంద్రబాబు, సంజీవరావు, హతీరాం, సుబ్బు, భాషా, ఆసీఫ్, సునీల్, పతీశ్, ప్రశాంత్, వినోద పాల్గొన్నారు. మంచుకొండలో బీఆర్ఎస్ మండల నాయకులు మందడపు నర్సింహారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో ఎన్నికల ఇన్‌చార్జ్ నూతనపాటి మధు, ఆత్మ చైర్మన్ భుక్యా లక్ష్మణ్ నాయక్, గ్రామ అధ్యక్షుడు, భుక్యా రాములు నాయక్, తేజావత్ శంకర్, అర్వపల్లి బిక్షం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ఆటో కార్మికులు అజయ్‌కు అండగా నిలవాలి

ఖమ్మం, నవంబర్ 1: ఆటో కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడిన పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, టాటూ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని వివిధ ఆటో అడ్డాలలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ధరాత్రి ఆపద వచ్చి అజయ్ దగ్గరికు వెళ్తే తాను ఉన్నానంటూ వెంట వచ్చే అజయ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆటో కార్మికులపై ఉందన్నారు. టాటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేష్, నగర అధ్యక్షుడు వేమా సిల్వారాజ్, కమిటీ సభ్యులు షేక్.జానిమియా, ఆంజనేయులు, సలీం, రాంబాబు, ముల్లర్, కార్మికులు పాల్గొన్నారు.